క్లుప్తంగా

అంకాలమ్మతల్లికి కంకణ ధారణ



ప్రత్యేక అలంకరణలో అంకాలమ్మతల్లి అమ్మవారు

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మ గూడూరులో వెలసిన అంకాలమ్మతల్లి కంకణ ధారణ మంగళవారం రాత్రి ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కంకణధారణ పురస్కరించుకుని విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ కంకణధారణ ప్రతీఏటా పౌర్ణమి రోజు అంకాలమ్మతల్లికి పూజారులు హరిశంకరయ్య, సుబ్బయ్య, అమర్నాధులు వేదమంత్రాలతో నిర్వహించారు. 28వ తేదీ నుంచి అంకాలమ్మ తిరుణాల ప్రారంభమై వచ్చే నెల 8వ తేదీన అమావాస్య రోజు ముగుస్తుంది. ఆచారం ప్రకారం కత్తికి అమ్మవారికి పెళ్లి నిర్వహించి అనంతరం కంకణం విప్పుతారన్నారు.

ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న చలపతి

పులివెందుల టౌన్ : పట్టణంలోని రాజారెడ్డి కాలనీలో నివాసముంటున్న బాబు అనే కార్మికుడు బుధవారం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కొట్టి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు దహన సంస్కారాలకు మృతుడి కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చలపతి, ఉపాధ్యక్షుడు టైటిస్, తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు పోస్టర్ల విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న పీఠాధిపతి

జమ్మలమడుగు : ఆస్థానయే గౌసియా సయ్యద్ షా బడే గౌస్‌పీరాఖాద్రీ 92వ ఉరుసు మహోత్సవంకు సంబంధించిన పోస్టర్లను పీఠాధిపతి సయ్యద్‌షా గౌస్‌పీరాఖాద్రీ బుధవారం ఆస్థానయే గౌసియాలో ఆవిష్కరించారు. మే 10వ తేదీ శుక్రవారం నిషాన్ ఆవిష్కరణ కార్యక్రమంతో ఉరుసు మహోత్సవాలను ప్రారంభిస్తారన్నారు. ఈ ఉరుసులో పలుసేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. మే 12వ తేదీన నిరుపేద ముస్లిం పిల్లలకు ఖత్నా(వడుగులు) ఉచితంగా చేస్తారన్నారు. 19వ తేదీ పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 20వ తేదీన సర్వమత సమ్మేళన కార్యక్రమం, మే 21న గంథం, 22న ఉరుసు మహోత్సవం నిర్వహిస్తారన్నారు. ఉరుసు రోజున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆస్థానయే గౌసియా మసీదు అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, రజాక్ పీర్, ఎంఎం బాషా పాల్గొన్నారు.


వ్యాసరచన పోటీలో విద్యార్థిని ప్రతిభ



ప్రశంసాపత్రం అందుకుంటున్న వైష్ణవి

ముద్దనూరు : జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని వైష్ణవి ప్రతిభ కనబరిచింది. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో 9వ తరగతికి చెందిన వైష్ణవి జిల్లాస్థాయిలో 3 వస్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవికి రూ.2వేల నగదు ప్రోత్సాహక బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

కౌన్సిలర్ జ్ఞాన ప్రసూనకు నివాళి



నివాళులు అర్పిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

జమ్మలమడుగు : మున్సిపల్ వైఎస్సార్‌సీపీ 4వ వార్డు కౌన్సిలర్ వంగల నాగేంద్ర కుమార్తె జ్ఞాన ప్రసూన మృతి పట్ల ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిలు నివాళులు అర్పించారు. బుధవారం ఉదయం రామిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న వంగల నాగేంద్ర ఇంట్లో ప్రసూన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, పరిశీలకుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి, గిరిధర్‌రెడ్డి, పొన్నపురెడ్డి శివారెడ్డి, కౌన్సిలర్లు ముల్లాజానీ, నూర్జహాన్‌లు ఉన్నారు.

జగనన్న అందిస్తున్న పాలనకు మద్దతివ్వండి

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న జనరంజక పాలనకు మద్దతివ్వాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని కొమ్మద్ది, సర్వరాజుపేట ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో ఆయన తన సోదరుడి కుమారుడు కృష్ణసాయిరెడ్డితో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరపునాయునిపల్లె మండలంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి చేశామన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీని తరిమికొట్టడం జరిగిందని ప్రస్తుతం మళ్లీ టీడీపీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబుకు, వారి నాయకులకు ప్రజల బాగోగులు పట్టవని ఎంతసేపు దోచుకోవడం దాచుకోవడం మాత్రమే వారికి తెలుసన్నారు. ప్రజల గురించి నిత్యం ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రారెడ్డి, గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, సర్పంచు తిరుపాలమ్మ, ఎంపీటీసీ రామాంజనేయులు, స్థానిక నాయకులు నాగిరెడ్డి, రామాంజనేయుల్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, రమణారెడ్డి, చిన్న హనుమంతు, శ్రీనివాసుల్‌రెడ్డి, గంగిరెడ్డి, బాలగుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను అత్యధిక మెజార్టీతో సీఎం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో వారు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ పథకాలు అందించారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సీఎం చేయాలన్నారు. అలాగే కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రవీంద్రనాథ్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



వీరపునాయునిపల్లె : కొమ్మద్దిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక అరుంధతినగర్, సుగాలి కాలనీ, ఎల్లమ్మ కాలనీలలో సీకేదిన్నె జెడ్పీటీసీ నరేష్ రామాంజులురెడ్డి స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. రామనపల్లిలో టీటీడీ బోర్డు మెంబర్ మాసీమబాబు, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ పుత్తా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, గంగిశెట్టి, సుధాకర్, శంకర్, కిట్టు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, జి.ఎన్.భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, గణేష్‌రెడ్డి, సొంతం నారాయణరెడ్డి, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, మెడికల్ రవిరెడ్డి, ఆర్‌ఎస్‌ఆర్, ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, ప్రదీప్‌రెడ్డి, రఘురాంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నూరులో ప్రచారం నిర్వహిస్తున్న సీకేదిన్నె జెడ్పీటీసీ పి. రామాంజులురెడ్డి

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన ప్రగతి పథంలో సాగిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలు అభ్యున్నతి చెందారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 14 వార్డులో ఆ వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జంషద్, వార్డు ఇన్‌చార్జి షాహింద్, మైనార్టీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని ఎస్.ఉప్పలపాడులో ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డిలను 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మాజీ టీబీహెచ్‌ఎల్‌సీ చైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ అగస్టేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు : ఓటర్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక 4 రోడ్ల కూడలి, సాయినగర్‌కాలనీ, ఎస్వీ గిరికాలనీ, ఎల్‌ఎం కాంపౌండ్, పాతబస్టాండు తదితర ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. సర్పంచ్ బోనం సరళ, మాజీ సర్పంచ్ నాగమల్లమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఇంద్రాణి, నాయకులు వరదారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గుర్రప్ప, సుమంత్, రమేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి ఎం.క్రాంతిప్రియారెడ్డి

కొండాపురంలో..

కొండాపురం : స్థానిక పాత ఊరు, సీఎంఆర్ కాలనీలలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతరాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఒంటెద్దు రఘునాథరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి, కొండు వాసుదేవరెడ్డి, బోటు, కిట్టయ్య, కొండు వినోద్‌కుమార్ రెడ్డి, రామంజినేయుల్‌రెడ్డి, ప్రవీణ్ యాదవ్, సన్ని, సాయిప్రకాష్, అల్లం సత్యం తదితరులు పాల్గొన్నారు.



సింహాద్రిపురం : వృద్ధురాలిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని బొజ్జాయిపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జగనన్న సీఎంగా ఉంటేనే పేద ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. పచ్చ పార్టీలు చేసే అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీర సురేంద్రనాథ్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, శివానందరెడ్డి, నారాయణరెడ్డి, పటాన్ రహీముల్లా, మహమ్మద్ లతీఫ్, శివారెడ్డి, పాపిరెడ్డి మురళీమోహన్‌రెడ్డి, చౌడయ్య, శ్రీరామిరెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, రమేష్ రెడ్డి, రవికుమార్‌రెడ్డి, రిషికేశవరెడ్డి, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



చెన్నూరు : రామనపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ముద్దనూరులో ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, మునిరాజారెడ్డి

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్ధములు, చెవిలో కర్ణభేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్ఫెక్షన్, మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్లు పగులుట, పులిపిర్లు, పేను కొరుకుట, జుట్టు రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్ఠు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9963170177, 08568286189 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పులివెందుల టౌన్ : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పులివెందులలోని నలంద పాఠశాలకు చెందిన విద్యార్థులు తేజ్‌దీప్‌రెడ్డి 593 మార్కులు, రాణి 590 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ నేపథ్యంలో పాఠశాల కరస్పాండెంట్ సోమేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటస్వామిరెడ్డిలు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి తేజ్‌దీప్‌కు రూ.30వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన రాణికి రూ.10వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజిత, హెచ్‌ఎం సర్వేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.



నలంద విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటస్వామిరెడ్డి

విద్యాధరి పాఠశాలలో..

విద్యాధరి పాఠశాల విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు సాధించారు. 64 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో పాస్ కాగా చేతన్ సాకేత్‌రెడ్డి 588 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే పూజిత 585, నాగసిద్దార్థ్ 582 మార్కులు సాధించారు. 27 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించగా 47 మంది 500 మార్కులకు పైగా సాధించినట్లు విద్యాధరి విద్యాసంస్థల డైరెక్టర్ భానుప్రకాష్, కరస్పాండెంట్ నాగరాజు, ప్రిన్సిపల్ జకీర్‌లు తెలిపారు.



చేతన్ సాకేత్‌రెడ్డి 588

వేంపల్లె మండలంలో..

వేంపల్లె : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 201 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 186 మంది, 92శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివముణెమ్మ, నారాయణమ్మలు తెలిపారు. దిలీప్‌కుమార్ 569, అబూహుస్సేన్ 566, సాయిచరణ్ 565, మహీర్ 558 మార్కులు సాధించారు. జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 164 మంది పరీక్షలు రాయగా 157 మంది, 96శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఐశ్వర్య 586, నాగరిషిత 586, ఇషిత 576, గంగాజయశ్రీ 574 మార్కులు సాధించారు. జిల్లాపరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో 95శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో షాజియా 576, అఫ్రీన్ 575, నస్రీన్ 573, బుష్రియా 571 మార్కులు సాధించారు.

ఓపీఓలకు శిక్షణ తరగతులు

లింగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఓపీఓలకు ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్‌లో తీసుకోవాల్సిన విధివిధానాలపై ఏఎల్‌ఎంటీఎస్‌లు శిక్షణ నిచ్చారు. బ్యాలెట్ పత్రాలు, ఓటింగ్‌బూత్, బ్యాలెట్ బాక్సు, ఓటర్ ఐడెంటీ గుర్తింపు, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఏఎల్‌ఎంటీఎస్‌లు పద్మనాభరెడ్డి, సెల్వరాజ్‌లు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆర్‌ఐ సురేంద్రనాథ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

మట్కా బీటర్ అరెస్ట్

కొండాపురం : మండలంలోని పొట్టిపాడులో బుధవారం మట్కా రాస్తున్న రామ్మోహన్‌ను అరెస్ట్ చేసి అతని వద్దనుంచి రూ.2660 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కొండాపురం ఎస్ఐ యోగీంద్ర తెలిపారు.

వైఎస్ కుటుంబ సభ్యుల వెంటే మాదిగలు

పులివెందుల రూరల్ : మాదిగలు వైఎస్ కుటుంబ సభ్యుల వెంటే ఉంటారని డిస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతునిస్తున్నారన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మాదిగలకు అన్నివిధాల న్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పడనే నమ్మకం మాదిగలలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలందరూ వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించడం శుభపరిణామం అన్నారు.

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కెనరా బ్యాంకు రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఎం.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18–45 సంవత్సరాల మధ్య వయస్సుగల గ్రామీణ ప్రాంత మహిళలకు 30 రోజులపాటు శిక్షణ ఉంటుందని, ఈనెల 25నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు.

నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామినేషన్‌కు తరలిరావాలి



మాట్లాడుతున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల : పులివెందులలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారని ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులతో పాటు మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను, నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 8గంటలకు పట్టణంలోని సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో జరిగే బహిరంగసభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అక్కడి నుంచి అంబకపల్లెరోడ్డులో ఉన్న ఆర్‌ఓ కార్యాలయంలో ఆర్‌ఓ వెంకటేశ్వర్లుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామినేషన్ పత్రాన్ని ఉదయం 11 గంటల నుంచి 12 గంటలలోపు అందజేస్తారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని, అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

సీఎం నామినేషన్‌కు తరలిరండి

పులివెందుల రూరల్ : మండలంలోని పార్టీ శ్రేణులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నామినేషన్‌కు తరలిరావాలని పులివెందుల వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి దుష్యంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నామినేషన్ కార్యక్రమానికి మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె, కొత్తపల్లె, ఎర్రబల్లి, మల్లికార్జునపు రం, అచ్చవెల్లి, ఎర్రిపల్లి, తుమ్మలపల్లె, కనంపల్లె, మొట్నూతలపల్లె గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు భారీగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నామినేషన్‌కు తరలివచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పులివెందులలో గురువారం వేయనున్న నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పిలుపునిచ్చారు.

తొండూరులో..

తొండూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నేడు పులివెందులలో నామినేషన్ వేయనున్నారని ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డిలు కోరారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను కార్యకర్తలు విజయవంతం చేయాలని జెడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల టౌన్ : వచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా రాణించాలని ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం తెలిపారు. బుధవారం స్థానిక ఉర్దూ పాఠశాలలో స్నేహిత అమృతహస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితవిద్య ఉపాధ్యాయ బృందం సహకారంతో పాలిసెట్, ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షలకు గత నెలరోజులుగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ 10వ తరగతి తర్వాతనే విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకోవడం మొదలవుతుందన్నారు. కష్టపడి ఉన్నతంగా చదివినప్పుడే అనుకున్నది సాధించవచ్చునని వారు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచితవిద్య ఉపాధ్యాయ బృందం వెంకటనారాయణ, ఓబులరెడ్డి, శేషమహేశ్వరమ్మ, శ్రీదేవి, సుబ్బారెడ్డి, అమర్నాథరెడ్డి, కృష్ణారెడ్డి, రామకృష్ణయ్య, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, శ్యామ్‌కుమార్‌రెడ్డి, రామాంజనేయులు, సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.



ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఉపాధ్యాయ బృందం

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

కడప కల్చరల్ : గోవిందమాంబకు జై, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామికి జై, ఈశ్వరీమాతకు జై అని భక్తులు ప్రతిధ్వనించారు. 'స్వామీ.. మమ్మల్ని దీవించు' అంటూ వేడుకున్నారు. నగరంలోని బిల్టప్ దగ్గర ఉన్న హోమియోపతి కాలేజీ సమీపంలోని ఆచార్ల కాలనీలో శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఇక్కడ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఉదయం ప్రభాతసేవ, యాగశాల ప్రవేశం, కలశతీర్థం, గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ ప్రతిష్ట, ఆచార్యాధిరుత్విగరణం, మృత్సగ్రహణం, సర్వతోభద్రమండల, వాస్తు నవగ్రహ అష్టదిక్పాలక, యోగిని క్షేత్రపాల, మండల కలశస్థాపనలు, పూజలు, అగ్నిమథనం, హవనం, మహానైవేద్యం, తీర్థప్రసాద వితరణ తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మండలార్చనలు, హోమాలు, క్షీరాదివాసం, మహామంత్ర పుష్పం, కుష్మాండబలి తదితర పూజలు చేశారు. ఈ కార్యక్రమాలను బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లెకు చెందిన శతాధిక ప్రతిష్టాచార్యులు గోవిందస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శుక్రవారం గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, సిద్ధిమూర్తి, మహాగణపతి, ఆదిత్యాది నవగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు జరుగును.



వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం

వైవీయూ డిగ్రీ పరీక్షా కేంద్రాల తనిఖీ

వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షా కేంద్రాలను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య బుధవారం తనిఖీ చేశారు. వైవీయూ అనుబంధ డిగ్రీ కళాశాలల 1, 2, 4, 6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 57 కేంద్రాలలో 31,830 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. బుధవారం వీసీ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యలు ఖాజీపేటలోని సాహిత్య డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేశారు. పరీక్షల్లో ఏ చిన్న లోటుపాట్లు జరిగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలను వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి, హైపవర్ కమిటీ సభ్యులు ఆచార్య డి. విజయ రాఘవప్రసాద్, ప్రొద్దుటూరు, మైదుకూరులో పరీక్ష కేంద్రాలను, ఆచార్య మధుసూదన్ రెడ్డి, రాయచోటిలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.